11వ పాఠం సెప్టెంబరు 4-10

# ఆశించిన ప్రకారము చాలా హెచ్చుగా

**సబ్బాతు మధ్యాహ్నము సెప్టెంబరు 4**

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యములు : 1కొరింథి 10:1-11; లేవీ 4:32-35; హెబ్రీ 4:1-11; కీర్త 95:8-11..**

**కంఠతవచనం: "వారు ఆశించిన ప్రకారము మనము చెడ్డ వాటిని ఆశించకుండునట్లు ఈ సంగతులు మనకు దృష్టాంతములుగా ఉన్నవి" (1కొరింథీ 10:6).**

అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని న్యూయార్కు నగరములో క్వీన్సు వస్తు ప్రదర్శనశాలను మీరు దర్శించవచ్చు. ఈ వస్తు ప్రదర్శనశాల న్యూయార్కు నగరము యొక్క నమూనాకు నిలయముగా ఉన్నది. ఈ నగర నమూనాయే పెద్దది. ఇందులో న్యూయార్కు నగరమందున్న భవనాలను చూపిస్తుంది. ఈ నమూనా సుమారు 9,335 చదరపుటడుగులు (870 చదరపు మీటర్లు) ఉంటుంది. దీనిని తయారు చేయుటకు 3 సం॥లు నైపుణ్యం గల 100 మంది పనివారు పనిచేశారు. దానిని 1964లో నిర్మించుట పూర్తి చేశారు. తరువాత సంవత్సరాలుగడిచే కొలది 1990 వరకు పట్టణములో వచ్చిన మార్పులను ఈ నమూనాలో చేర్చారు. న్యూయార్కు నగరమునకు ఈ నమూనా ఆశ్చర్యమును గొలిపే నకలుయై యున్నది.

ఇది చివరకు ఒక నకలు మాత్రమే. నకలు అనగా దీనికన్నా పెద్దదైన దానికి ఒక ఉదాహరణ అని అర్ధము.

నకలులన్నియు ఈ విధంగా చేయబడుతాయి. అవి నిజమైనవి కావు. వేరే వాటికి అవి చిహ్నములు లేక గుర్తులు. ఏ వస్తువు లేక భవనమునకు ఉదాహరణగా నమూనా ఉన్నదో దానిని గూర్చి మనము అర్ధము చేసుకొనుటకు ఇది సహాయపడుతుంది. అయితే నమూనా దేనినైతే అది మాదిరిగా చూపునో దాని స్థానమును ఇది భర్తీ చేయలేదు. బైబిలు కూడా ఎన్నో నమూనాలతోను, ఉదాహరణలతోను నిండియున్నది. ఈ నమూనా మనకు నిజమైన పెద్ద బైబిలు సత్యాలను చూపిస్తాయి. హెబ్రీ 4లో అటువంటి బైబిలు సత్యాలలో ఒకటైన సత్యమును గూర్చి చూపును. అది విశ్రాంతికి సంబంధించిన బైబిలు సత్యమైయున్నది.

ఆదివారం సెప్టెంబరు 5

**మోషేలోను బాప్తిస్మము పొందిరి (1కొరింథీ 10:1-11)**

**కొరింథీయులతో పౌలు మాట్లాడాలనుకున్నపుడు "ఉదాహరణ"లను గూర్చి ఏ వర్తమానము ఇవ్వాలనుకున్నాడు? (1కొరింథీ 10:1-11).**

1కొరింథి 10:6లో వ్రాయబడిన 'ఎగ్జాంపుల్' (ఉదాహరణ) అనే మాట గ్రీకు పదమైన 'టైపోస్' నుండి వచ్చినది. ఒక టైప్ లేక ఎగ్జాంపుల్ అనే మాటలను ఏదైనా ఒక నిజమైన దానికి వాడరు. ఒక టైప్ అనగా ముద్ర, గుర్తు, చిహ్నము వంటి అర్థమునిస్తుంది. 'టైప్' అనే మాటను ఏదైనా ఒక నమూనాను గురించి వివరించేటప్పుడు వాడుదురు.

"హెబ్రీ 8:5 ఒక మంచి ఉదాహరణను లేక ఒక నమూనాను వివరిస్తుంది. ఈ నమూనా మనకు ఒక ముఖ్యమైన బైబిలు సత్యమును చూపించుచున్నది. 'మోషే గుడారము అమర్చబోయినపుడు -కొండ మీద నీకు చూపబడిన మాదిరి చొప్పున సమస్తమును చేయుటకు జాగ్రత్తపడుము అని దేవుని చేత హెచ్చరించబడిన ప్రకారము ఈ యాజకులు పరలోక సంబంధమగు వస్తువుల ఛాయా రూపకమైన గుడారమునందు సేవ చేయుదురు" (హెబ్రీ 8:5).

పరలోకములో ఉన్న విషయాన్ని బైబిలు సత్యముగా మనకు బోధించుటకు దేవుడు భూమి మీదున్న విషయాన్ని ఎంచుకుంటాడు. హెబ్రీ 8:5లో నిర్గమ 25:9లో వ్రాయబడిన విషయాన్ని చూస్తున్నాము. "నేను నీకు కనుపరచు విధముగా మందిరము యొక్క రూపమును దాని ఉపకరణముల రూపమును నిర్మింపవలెను" (నిర్గమ 29:5

ఈ ఉదాహరణ ద్వారా పౌలు 1కొరింథి 10వ అధ్యాయములో ఏమి మాట్లాడుచున్నాడో మనము గ్రహించగలము. ఈ అధ్యాయములో ఇశ్రాయేలీయుల వాగ్దాన భూమిలోనికి ప్రవేశించక పూర్వము, వారికి అరణ్యములో ఎదురైన అనుభవములను గూర్చి మాట్లాడుచున్నది. "మన పితరులందరు (1కొరింథి 10:1) అనే మాటలు ఐగుప్తు విడిచిన ఇశ్రాయేలీయులను మనకు చూపిస్తుంది. దేవుడు మేఘము క్రింద వారిని నడిపించెను. వారి కొరకు దేవుడు ఎట్లు సముద్రమును పాయలుగా

చేయుట వలన ప్రజలు ఆరిననేల మీద నడిచి ఆవల ఒడ్డుకు చేరారు. అందువలననే ఇశ్రాయేలీయులు ఒక నూతన జీవితములోనికి బాప్తిస్మము పొందారు అని పౌలు చెప్పుచున్నాడు.

అరణ్యములో ప్రజలకెదురైన అనుభవములన్నియు ఉదాహరణలైయున్నవి. ఇవి యేసునందు బాప్తిస్మమును చూపుతున్నవి. అదే రీతిలో 'మన్నా' పరలోకము నుండి పంపబడిన ఆహారమును ఒక పద చిత్రముగా నిర్గమ 16:31-35లో వివరించెను. పద చిత్రముగా వాడబడిన మన్నాను ఆత్మీయ ఆహారముగా పౌలు 1కొరింథి 10:3లో వర్ణించుచున్నాడు. ఇశ్రాయేలీయులు బండలో నుండి వచ్చిన నీటిని త్రాగారు.

పౌలు ఏమన్నాడంటే ఆ బండే యేసుకు సూచన అని 1 కొరింథి 10:4లో చెప్పాడు. యదార్ధముగా చూస్తే యేసు "మనకు జీవమునిచ్చే ఆహారమైయున్నాడు" (యోహా 6:48) ఆయన మనకు జీవజలమునై యున్నాడు. (యోహా 4:10) బైబిలు సత్యములను బోధించుటకు పౌలు పాతనిబంధన చరిత్రనుండి ఉదాహరణలను తీసుకున్నాడు. ఈ బైబిలు సత్యమునే నేడు క్రైస్తవులమైన మన జీవితాలకు అర్ధమునిస్తుంది.

**సోమవారం** **సెప్టెంబరు 6**

**మరికొన్ని పాతనిబంధన ఉదాహరణలు (లేవి 4:32-35)**

మనము పాత నిబంధనలో జరిగిన ఆరాధనను గూర్చి చదివినపుడు చాలా చిహ్నములు లేక పద చిత్రాలు కనిపిస్తాయి. ఈ పాత నిబంధన ఉదాహరణలు నూతన నిబంధన సత్యములను చూపిస్తాయి. లేవి కాండము అటువంటి ఉదాహరణలతో నిండియున్నది. నవీన కాలములో బైబిలు చదువుచున్న కొందరికి ఈ ఉదాహరణలు చికాకు పెట్టే విధముగా ఉన్నట్లు భావిస్తున్నారు. అందువలన వాటిని చదువుట లేదు. చాలా సిగ్గుకరమైన విషయము. పాతనిబంధనలో కనిపించే ఉదాహరణలు ఎన్నో ప్రాముఖ్యమైన సత్యాలను బోధిస్తాయి.

**లేవి 4:32-35లో** వ్రాయబడిన ప్రకారము ఇశ్రాయేలీయుడు పాప పరిహారార్ధ

**బలిని అర్పించాలనుకున్నపుడు అతడు అనుసరించాల్సిన నియమాలను గూర్చి చదవండి. ఈ బలి ఏ బైబిలు సత్యమును బోధిస్తుంది? ఇక్కడ పేర్కొనబడ్డ పాప పరిహారార్థ బలికిని యోహాను 1:29; 1పేతురు 1:18-21లో ఉన్న దానికిని మధ్య సంబంధము ఏమిటి?**

బలియర్పణలు మరియు ఆరాధనకు సంబంధించిన ఇతర అర్పణలు మనకు ప్రాముఖ్యమైన బైబిలు సత్యాలను చూపిస్తాయి. అయితే జనులు ఆరాధనలనెందుకు చేసేవారు? బలియర్పణలు, ఇతర అర్పణలు ఎందుకు అర్పించేవారనే విషయాలను గూర్చి తెలుసుకొనాలి. అప్పుడు వాటికి సంబంధించిన అన్ని విషయాలు కూలంకషముగా అర్థము చేసుకోగలము. పాతనిబంధనలో చూస్తే బలియర్పణలు అర్పించుట, ఆరాధనలు చేయుట అనే విషయాలు కొన్ని ప్రత్యేక సందర్భాలలోను, కొన్ని ప్రత్యేక స్థలాలలోను జరుగుతుండెడివి. ఈ రకమైన వివిధ కార్యాల ద్వారా దేవుడు సంతోషించి ఆయనకు ఇంపైనవిగా ఉండులాగున ఆచరించేవారు. ఆయనకెప్పుడు ఎక్కడ తన ప్రజలు బలియర్పణలు ఇవ్వాలని దేవుడు వారికి చెప్పాడు.

అర్పణలు చెల్లించే విషయములో రక్తమునకు ఒక ప్రధానమైన భాగముంది. ఈ విభాగమేమియు సుందరమైనది కాదు మరియు అది సుందరముగా ఉండాలని దాని ఉద్దేశము కాదు. ఎందువలనంటే రక్తము మనకు భూమి మీద ఎక్కువ వికారమును కలిగించే పాపమును చూపిస్తుంది.

పాత నిబంధన ఆరాధనలో రక్తమెందుకు ప్రాముఖ్యము? యాజకుడు ఎందుకు రక్తాన్ని తీసుకొని బలిపీఠపు కొమ్ముల మీద చమరవలెను. ఒక జంతువును దేవునికి పాపపరిహారార్థ బలిగా అర్పించాలంటే కొన్ని నియమాలు పాటించాలి. ఆ నియమాలు ఎందుకు పాటించాలో, ఆ అర్పణలు వివరించవు? ఇశ్రాయేలీయులకు అప్పటికే వాటి యొక్క విశిష్టతను గూర్చి తెలుసుకుంటారు (లేవి 17:11).

రక్తమును గూర్చి అతిప్రధానమైన వివరణను లేవి 4:32-35లో వివరించబడెను. "సమాధాన బలి పశువు యొక్క క్రొవ్వును తీసినట్లు దీని క్రొవ్వంతయు తీయవలెను.

యాజకుడు యెహోవాకు అర్పించు హోమముల రీతిగా బలిపీఠము మీద వాటిని ధూపము వేయవలెను. అతడు చేసిన పాపము విషయమై యాజకుడు అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును. (లేవి 4:35) మనలను రక్షించు నిమిత్తము ఇపుడు పరలోకంలో యేసు ఏమి చేయుచున్నాడో ఈ అర్పణలు మనకు చూపిస్తున్నవి.

మంగళవారం సెప్టెంబరు 7

**విశ్రాంతి కొరకు మాదిరి (హెబ్రీ 4:1-11)**

విశ్రాంతిని చూపించే కొన్ని బైబిలు చిహ్నములేమిటి? హెబ్రీ పత్రికలో ఉన్న ఒక ఉదాహరణను ఇప్పుడు పరిశీలిద్దాము.

**హెబ్రీ 4:1-11 చదువుడి. ఈ వాక్యాలలో వ్రాయబడిన ప్రకారము దేవుని విశ్రాంతిలోనికి ప్రవేశించుట అంటే ఏమిటి? ఈ అంశమును అర్థము చేసుకొనుటకు ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచి పెట్టిన అనుభవము మరియు వారు 40 సం॥ కాలము పాటు అరణ్యములో నివసించిన అనుభవం ఎట్లు సహాయపడును?**

హెబ్రీ 4:1-11లో గత కాలమందు ఏవిధముగా దేవుని చేత నడిపింపబడినామో అనే పాఠము నేర్చుకొనుటకు ఈ వాక్యాలు సహాయపడినవి. "కాబట్టి అవిధేయత వలన వారు పడిపోయినట్లుగా ఎవడును పడిపోకుండా" (హెబ్రీ 4:11). అందుచేత దేవుడు నిన్ను నడిపించినపుడు దానిపై దృష్టి పెట్టు. పాతనిబంధన కాలములో దేవుడు ఇశ్రాయేలుకు శుభవార్తను బోధించెను. అయితే చివరికి ఆ శుభవార్త వారికి ఏమాత్రము మేలు చేయలేదు. వారు దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేశారు (హెబ్రీ 3:7-15తో పోల్చి చూడుడి) అందుచే దేవుడు ఆశించినట్లుగా ఇశ్రాయేలీయులకు ఎన్నడూ విశ్రాంతి లభించలేదు.

హెబ్రీ 4:3 విశ్వాసమునకును మరియు విశ్రాంతికి మధ్య ఉన్న సన్నిహిత సంబంధమును మనకు చూపిస్తుంది. దేవునిని నమ్మి విశ్వసించినపుడు మాత్రమే

దేవునియందు దొరికే విశ్రాంతిలో ప్రవేశించగలము. యేసు మనకు విశ్రాంతిని వాగ్దానము చేయుచున్నాడు. ఆయన మనకు చేసిన వాగ్దానములను నెరవేరుస్తాడని నమ్మవలసియున్నాము.

**హెబ్రీ 4:3 చదివి ఇశ్రాయేలీయులకు అరణ్యములో ఎదురైన సమస్య ఏమిటి? వారికిని మనకును శుభవార్త ప్రకటించబడెను. (హెబ్రీ 4:2) వారు చేసిన పొరపాట్ల నుండి ఏ పాఠమును నేర్చుకొనవలెను?**

నూతన నిబంధన కాలములోని ఆదిమ క్రైస్తవులు పాతనిబంధనను అంగీకరించారు. యేసు దేవుని గొఱ్ఱెపిల్లయనియు వారి పాపములనిమిత్తమై తన ప్రాణమును పెట్టెనని వారు నమ్మారు. ఆయన చేసిన బలియాగము నందు విశ్వాసముంచుట వలన వారు రక్షింపబడిరి. యేసునందు వారు చూపిన విశ్వాసము వలన విశ్రాంతి లభించెను. నేడు మనకు కూడా అదే విశ్రాంతిని అనుగ్రహించుచున్నాడు.

బుధవారం సెప్టెంబరు 8

## మీ హృదయములను కఠినపరచుకొనకుడి (హెబ్రీ 4:4-7)

**హెబ్రీ 4:4-7; కీర్త 95:8-11 చదువుడి. హెబ్రీ పత్రికనుండి కీర్తనల నుండి చూపబడిన ఈ వాక్యాలలో నీవు ఎటువంటి హెచ్చరికను చూస్తున్నావు? నేడు ఆ హెచ్చరిక మనకిచ్చుచున్న అర్థమేమిటి?**

హెబ్రీ 4:4-7 ఇశ్రాయేలీయులు దేవునియందు ఏవిధముగా విశ్వాసము చూపించలేదో మాట్లాడుచున్నది. దేవుడు వారికి విశ్రాంతినివ్వాలని కోరుకున్నను అది వారికి లభించలేదు (హెబ్రీ 4:4-7లో కీర్త 95లోని మాటలను ఉదాహరించినట్లు చూస్తున్నాము. కీర్త 95:8-11 అరణ్యములో ఇశ్రాయేలీయుల యొక్క అనుభవము పాపము నుండి దేవుడు మనకు అనుగ్రహించు విశ్రాంతికిని మధ్య సంబంధమున్నట్లు చూపిస్తుంది. ఇశ్రాయేలీయులు దేవుని విశ్రాంతిలోనికి ప్రవేశించరని ఆయన వాగ్దానము చేసినట్లు కీర్త 95 చెప్పుచున్నది. ఆ కాలములో విశ్రాంతి అనగా వాగ్దాన భూమి అని ఆ ప్రజలు నమ్మారు. అయితే పాతనిబంధన కాలములో విశ్రాంతి అనగా కేవలము వారు జీవించిన భూమి మాత్రమే కాదు గాని ఇంకా ఎక్కువ దానిలో ఇమిడియున్నదని తెలుస్తుంది.

40 సం।। తరువాత ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలోనికి ప్రవేశించరు. అది వాస్తవమే. కాని ఇక్కడ తెలుసుకోవలసిన విషయమేమంటే పురాతన ఇశ్రాయేలీయులకు దేవుడు విశ్రాంతిని అనుగ్రహిస్తాడని వారు నమ్మకపోవడము చేత ఆ ఇశ్రాయేలీయులు అరణ్యములోనే చనిపోయారు. వారు వాగ్దాన భూమిలో ప్రవేశించలేకపోయిరి. అయితే అరణ్యములో నూతన ఇశ్రాయేలీయుల గుంపు జన్మించారు. వారు అవిధేయులై చనిపోయిన ఇశ్రాయేలీయులను భర్తీ చేశారు. యౌవనస్తులైన ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలో ప్రవేశించి జీవించారు.

కొంతకాలము గడిచేసరికి నూతన ఇశ్రాయేలీయులకు చెందిన వారి పిల్లలకు యేసు వారి రక్షకుడనే అనుభవము లేకపోయెను. ఆయన క్షమించే ప్రేమయందు వారికి విశ్వాసములేదు. అందువలన వారికి కూడా నిజమైన విశ్రాంతి దొరకలేదు. ఈ నవీన బిడ్డలు దేవుని ఆజ్ఞలను మీరి చూపించిన అవిశ్వాసము దేవుని మీద నమ్మకములేదని తేలింది.

హెబ్రీ 4:6లో దేవుని ప్రజలకు ఆయన చేసిన విశ్రాంతి వాగ్దానము గూర్చి తెలుసునని చూడగలము. అయితే వారు దేవునికి అవిధేయులై విశ్రాంతిలోనికి ప్రవేశించలేకపోయారు. అవిధేయతకు విశ్రాంతిలోనికి ప్రవేశించపోవుటకు మధ్య ఉన్న సంబంధమేమి?

హెబ్రీ 4:6లోని 'నేడు' అనే పదము టుడే అని ఇంగ్లీషులో ఉన్నది. అయితే టుడే అను ఆ ఇంగ్లీషు మాటకు గ్రీకు పదము 'సెమిరాన్' అని ఉంది. సెమిరాన్ అనగా వృధా చేయుటకు మనకు సమయము లేదనే భావము. దేవుడు నేడే ఒక తీర్మానమును తీసుకోవాలని కోరుచున్నాడు. ఆయన అనుగ్రహించు విశ్రాంతిని అంగీకరించు (కీర్తన 95:7,8) ఇశ్రాయేలీయులు చేసిన పొరపాటును మనము చేయకూడదని హెచ్చరించుచున్నది.

**గురువారం** **సెప్టెంబరు 9**

## దేవుని ప్రజలకు మరియొక విశ్రాంతి (గలతీ 3:26-29)

యెహోషువా ఇశ్రాయేలీయులకు విశ్రాంతిని యివ్వలేదని హెబ్రీ 4:8-10లో

చదువుచున్నాము. అయితే దేవుడు తన ప్రజలకు విశ్రాంతిలో వాగ్దానము చేశాడు. దేవుడు అబద్ద మాడడు. అందువలన దేవుని ప్రజలు అనుభవించు మరియొక విశ్రాంతి ఉండి యుంటుంది. ఈ గుంపునకు చెందిన ప్రజలు కేవలం యూదయ క్రైస్తవులు మాత్రమే కాదు. ఎవరైతే యేసును తన స్వకీయ రక్షకునిగా అంగీకరిస్తారో అతను లేక ఆమె దేవుని ప్రజలలో చేర్చబడుదురు.

**గలతీ 3:26-29లో యేసును అంగీకరించిన ప్రజలను గూర్చి వర్ణించడం చూస్తున్నాము. ఇక్కడ దేవుడు నిన్ను 'దాసుడని స్వతంత్రుడని లేదు. లేక నీవు పని చేసుకొనుటకు స్వేచ్ఛా పరుడవని లేదు. పురుషుడని స్త్రీ అని లేదు (గలతీ 3:28).**

కొంతమంది ప్రజలు అంటున్నారు హెబ్రీ 4 ప్రకారము ఏడవ దిన సబ్బాతును పరిశుద్దముగా ఆచరించాలి అని ఉందని చెపుతున్నారు. ఇతర ప్రజలు ఈ వాదనను తిరస్కరిస్తున్నారు. వారి ప్రకారము దేవుడు మరియొక కడవరి కాల విశ్రాంతిని వాగ్దానము చేసాడు. కాబట్టి ఇక సబ్బాతును పరిశుద్ధముగా ఆచరించనవసరములేదు (హెబ్రీ 4) చూపిస్తుందని వాదిస్తున్నారు. హెబ్రీ 4 ఏమి బోధిస్తున్నదో అనే విషయాన్ని పైన పేర్కొనిన అభిప్రాయములతో హెబ్రీ 4 ఏకీభవించుట లేదు. సబ్బాతు విశ్రాంతి అంత్యకాలములో లభించే విశ్రాంతి యొక్క రుచిని కొంచెము చూపిస్తుందని హెబ్రీ 4 ద్వారా తెలుసుకొనగలము. సబ్బాతును యూదులు 'ఓలమ్ హబా'గా చూచును. అనగా హీబ్రూ భాషలో 'నూతన భూమి' అని అంటారు.

దేవుని ప్రజలకు భవిష్యత్తు విశ్రాంతి విషయమై చేసిన వాగ్దానమును బట్టి నిత్యజీవము కొరకు ప్రయాసపడనవసరము లేదని ఆ వాగ్దానము చూపిస్తుంది. మనలను రక్షించుట కొరకు దేవుని నమ్మాలి. ఆయన యొక్క కృప మరియు పాపక్షమాపణ యందు విశ్రాంతిని పొందవచ్చును.

హెబ్రీ 4 ప్రకారము నాల్గవ ఆజ్ఞ గైకొననవసరము లేదని చెప్పేవారు తప్పు చెప్పుచున్నారు. అవును యేసు మనకు పాపాలనుండి విశ్రాంతిని అనుగ్రహిస్తాడని

వాగ్దానము చేశాడు. అయితే ఆ వాగ్దానమును బట్టి ఇక 7వ దిన సబ్బాతును గైకొననక్కరలేదని దానిని తీసివేయుట లేదు. హెబ్రీ 4 నిజముగా సబ్బాతును పరిశుద్ధముగా ఆచరించవలసిన అవసరమును చూపించుచున్నది.

కష్టపడి పనిచేయుటను గౌరవించే ప్రజలు ఉన్న కాలములో జీవిస్తున్నాము. అందుచేత మరింత ఎక్కువగా యేసునందు విశ్రాంతి పొందవలసియున్నాము.

**కొంతమంది పాపాలు చాలా ఘోరముగా ఉండుట వలన అవి క్షమింపబడవు అని కొందరు అనుకుంటారు. అటువంటి జనులకు యేసునందు విశ్రమించుటకు నీవెట్లు సహాయపడగలవు?**

**శుక్రవారం** **సెప్టెంబరు 10**

## అదనపు అధ్యయనము

“ఎల్లవేళల మనము యేసునొద్దకు మన సమస్యలతో వచ్చుటకు ఇష్టపడము. మన హృదయములో ఉన్న బాధలను ఇతరులతో పంచుకుంటాము. మనకు సహాయము చేయలేని మనుష్యులకు సమస్యలను చెప్పుకుంటాము. సమస్తము యేసుకు చెప్పుటకు నిరాకరిస్తున్నాము. యేసు మన విచారములను, సంతోష సమాధానములుగా మార్చగలడు. మనము స్వార్ధముగా జీవించుట మానుకోవాలి. అది మనము చేసినపుడు సిలువకు మహిమను చెల్లిస్తాము. దేవుని వాగ్దానాలు చాలా విలువైనవి. బైబిలును చదువవలసియున్నాము. అప్పుడు మన యెడల దేవునికున్న ప్రణాళికను అర్ధము చేసుకొనగలము. ఎవరైతే ఆయనయందు నమ్మకము పెట్టుకుంటారో అట్టి వారిని యేసు ఎన్నడూ విడువడు” ఎలెన్ జి వైట్, సైన్సు ఆఫ్ ది టైమ్సు, మార్చి 17,1887, పుట 161.

ప్రియమైన యౌవనస్తులారా ప్రభువు నీ పేరును దేవుని సన్నిధిలోను పరిశుద్ధ దూతల మధ్యను ఒప్పుకొనే సమయము కొరకు ఆనందముగా ఎదురు చూస్తున్నావా?

యేసు నీ పరిశుద్ధ న్యాయమూర్తి. యేసు యొక్క రెండవ రాకడకు నీవు ఆయనయందు విశ్రాంతిని కనుగొని ఆయన నీ వ్యక్తిగత రక్షకుడని నీవు నమ్మవలసియున్నావు.

**చర్చించుకొనుటకు ప్రశ్నలు :**

1. సబ్బాతు విశ్రాంతి నిత్యజీవము యొక్క మంచిని మనకు ఏవిధముగా యిస్తుంది?
2. యేసు మనలను తిరిగి దేవుని యొద్దకు చేర్చును. ఆయనతో ఒకనిగా మనలను చేయును. రోమా 5:11 చదువుడి. దేవునితో ఒకనిగా ఉండుటంటే ఏమిటని నిన్నెవరైనా అడిగితే నీ జవాబు ఏమిటి?
3. మనకున్న సమస్యలను ఏవిధముగా నీవు పెద్దవిగా చేసుకొనకుండా చూడగలవు?
4. అరణ్యములో ఇశ్రాయేలు జనాంగము చేసిన అన్ని పొరపాట్లను మరొకసారి ఆలోచించు. వారివలెనే మనము కూడా ఏవిధముగా మన సమస్యలను ఎదుర్కొంటాము? వారి పొరపాట్ల నుండి మనము ఏవిధముగా నేర్చుకొనగలము?

❖❖❖